

నవీనమైన వాయిల్సురకాలు!

ఖటావ్ వాయిల్సు భారతదేశమునందే గాక విదేశములయందు కూడ వాణ్యమైనవిగను, పవిత్రమైనవిగను ఎంచబడుచున్నవి. 65 సంవత్సరములు పైగా ప్రఖ్యాతిచెందిన మిల్లులో తయారైన ఈ వాయిల్సు యొక్క అమ్మకమైన నునుపూ, నేత, పనితనమూ ఇతర వాయిల్సులో నుండజాలవు.

ఖటావ్

వాయిల్సు

అద్దకము వేసినవి, రంగు వేసినవి, మెర్సిరైజ్ చేసినవి.

ది ఖటావ్ మెర్సిస్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ, లిమిటెడ్., బొంబాయి.

K. M 11

ప్రజలకు లివర్ బ్రదర్సు వారి సందేశము నెం. 8 రు.

సబ్బు జాగ్రత్తగావాడిన



ఎక్కువరోజులువాడవచ్చును

సబ్బులు తయారుచేయుటకు కావలసియున్న రసాయనిక పదార్థములు, యుద్ధ సమయములో విరివిగా లభించకపోవుటచే, అందరికి సరిపడునంత సబ్బు సమకూరుట లేదు. అయినప్పటికిని, ప్రతివారును ఆరోగ్యతావసరము ననుసరించి, గృహము, గుడ్డలు, దేహము వీటిని పరిశుభ్రముగా యుంచవలయును. కావున సబ్బువిషయమై మిక్కిలి శ్రద్ధవహించి వీలయినన్ని రోజులవరకు సరిపోవునట్లుగా వాడుడు. మీ సహాయముకొరకు క్రింది విషయములను గమనించుడు.

సబ్బునునీటిలోతడవనియ్యవద్దు

సబ్బును వుపయోగించేటప్పుడు అనవసరంగా నీళ్లలో నానవివ్వవద్దు. సబ్బు నీళ్లలో తొందరగా కరిగిపోవుగల స్వభావము కలదగుటచే, ఏ మాత్రం నీళ్లలో తడవనిచ్చినా కనీసము ఒక మాట చిన్నబిడ్డకు కావలసినంతసబ్బు వ్యర్థము కాగలదు. సబ్బును చిల్లులుగల పెట్టెలో పెట్టండి. సబ్బును యీ విధంగా పొడిగా వుంచినయెడల దానిని చివరవరకు వాడుటకు వీలగును.

పాతసబ్బునుక్రొత్తదానికిఅతికించండి

చిన్న సబ్బుముక్కనైనా పారెయ్యవద్దు. పాతసబ్బుముక్కను క్రొత్త సబ్బునుతడివి క్రొత్త దానికి పాతముక్కను అతికించి ఎండపెట్టుడు. ఈ విధంగా పాతసబ్బును చివరదాకా వుపయోగించవచ్చును. ఈ పద్ధతి సన్‌లైటు, లైఫ్ బాయి, లక్సు టాయిలెట్ యీ అన్ని సబ్బులలోను అవలంబించ వచ్చును.

మరీవిపరీతముగాపోకండి

మేము సబ్బును జాగ్రత్తగా వాడమని చెప్పుటములో అసలు సబ్బును తక్కువగా వుపయోగించమని కాదు. సబ్బు శుచిగా వుండుటకు అవసరము—ఆరోగ్యముగా వుండుటకు బట్టలేమి, దేహమేమి, శుచిగా వుండుటావశ్యకము. కనుక మీ బట్టలను దేహమును ఎల్లప్పుడు సబ్బుతో శుభ్రపరచుకొనుడు—గాని సబ్బును అనవసరంగా మాత్రము వాడుకలో పాడు కానివ్వవద్దు.

లివర్ బ్రదర్సు — మంచి సబ్బులు తయారుచేయుదురు

సన్‌లైటు • లైఫ్ బాయి • లక్సు టాయిలెట్ • లక్సు లైఫ్ బాయి టాయిలెట్ • విమ్ • మంకీ బ్రాండ్

L.COM-33-169TL

పసుమర్తి కన్నయ్యశెట్టి అండ్ సన్. టెలిఫోన్. 4025. తంతివిలాసం GOLDWORKS.



సీమ కమలములు సవరం బంగారు ఆభరణములు సీమపెండి సామానులు ...

మదరాసు.

కష్టసుఖాలు

[కథ]

శ్రీ హారంబబాబు

సంసార భారమంతా కొంతయినా లేదు కవికి. తండ్రి చనిపోగానే ఆ భారమంతా భార్య శ్యామ భుజానికి వేసి ముఖంలో తొలిసారి నుంచి వెలిగే ఆన దమందహాసరేఖను నిలుపుకున్నాడు. కానీ శ్యామకు ఖాన సహజమైన యౌవ్వనకళ తొలగిపోయి గాంభీర్యానికి తావిచ్చింది.

సంపదగల సంసారం కాదు. తండ్రి కోయిట్లా చిట్టా ఆవర్జాలు వ్రాసి పేద సంసారాన్నింతకాలం గడిపాడు. కుమారుని సైతం ఈమార్గంలో నడుప ప్రయత్నించాడు, కాని ప్రయత్నం సఫలం కాలేదు.

తండ్రి చనిపోయిన తరువాత కుమారుడు వైశ్యవ్యవసాయం ఆరంభించాడు, కానీ ప్రయోజనం లేకపోయింది. కవితారాధన చేసే అతనికి చిట్టా ఆవర్జాలు వ్రాయటం నిర్జీవమై నిరుత్సాహం కల్పించింది. శ్యామకి సంసారం మెలా గడపటమో తోచలేదు. భర్త శోకగూటు ప్రశ్నించింది.

"ఇంటనున్న రవంతే చెల్లిపోయింది. ఇక కీలకం గడపట మెలా?

"నీకు తెలుసు; భగవంతు డెరుగు."

"మగవారయి మీకు తెలియదు!"

కవి జనా బివ్వక పాడ నారంభించాడు.

"చాలించండి. చీకటిలో ఇల్లు కాలుతూంటె అరుణోదయాన్ని వర్ణించటం! సిగ్గుపడండి"?

"సిగ్గు! సిగ్గెందుకు?" అంటూ కవి నవ్వనారంభించాడు.

కోపంతో గిట్టుచు తిరిగి శ్యామ వెళ్లింది. కవి ఆవర్జాపుస్తకం తెరిచాడు. కలం నడువ లేదు. నది ఒడ్డున కూచోవాలని కోరిక రేకెత్తి దతని మనస్సులో.

చెంతనే నది. కవి తిన్నగా వెళ్లాడు నది వంక. ఒడ్డున కూచుని ఆకాశంవంక చూసాడు. దూరాన నల్లని మేఘాల చెంత తెల్లని పక్షులు పంక్తులు దేరి వెళుతూన్నవి. డమటి దిక్కు చూసాడు. వసంతకర్లపు తెఱ అరుని చూపు నాపింది. నవక కిలకిలమని తన చెవుల్లో గిలిగిలింతలు చేసింది. తిరిగి చూసాడు. చెట్టుమీద గూడులో పిల్లకు తినిపించుతూంది పక్షి ఒకటి. కొమ్మలలో వ్యాపించిన లత మనోహరమైన సంధ్యను చూసి రంగురంగుల పూలను ఆనందబాష్పాలు లా రాలుస్తూంది. అంతా నిశ్శబ్దమైంది. నది కలకలధ్వనంమాత్రం వినిపించుతూంది కవికి. స్వరం కలుపుతూ గానంచేసా డతడు.

కవి ఇంటికి మళ్లేపరికి శ్యామ విరక్తి చూపించలేదు. మందహాసం చేస్తూ సంధ్యదీపం పట్టుకొని తులసిచెంత నిలుచునుంది. "మెస్నిగ్ధకల్యాణమూర్తి — ఆమెకళ్లలో నున్నరజనీప్రసన్నత-శరీరభంగిమలో రజనీ మధ్యస్థ రహస్యలహరి. కవి ఆమె కొంచెం గా "కల్యాణి" అని పిలిచాడు. శ్యామ కిలకలనవ్వుతూ "కల్యాణి కాదు, శ్యామా" అని చెంతకు లాక్కుంది. గాలికి దీప మారింది.

2

మూడుసంవత్సరాలు శ్యామ సంసారం గడపటంలో నిస్సహాయమై పరిశ్రమ దేహింది. పేదతనం ఇంటినుంచి బయట నొక్క అడుగైన వేయకపోవటమే కాక, నట్టింట పీటవేసి కూచుంది. కవి కవితాదేవి నంతగా చిత్రించలేదు, చిత్రింపబడిన రసవంతసైతం ప్రజలను రంజింపజేయలేదు. సంగీతం ఆకలితో శ్యామ తన సహనశక్తి ప్రదర్శించి నపుడుమాత్రం ఆమె కుత్సాహం కలిగించబానికని కవి వ్రాయ నారంభించుతాడు, నదిని వినిపించుతాడు.

"విను శ్యామా! రాజపుత్రిక ఏమంటూందో"

తొలుత శ్యామ హృదయం కోపంచేసి నుండేది. కవితా చిందూ గుండెమంట చల్లలేది, కుతూహలం కలిగేది.

"తరువాత? తరువాత?"

"తరువాత ఏమీలేదు"

"ఇంత చక్కగా మీరు వ్రాస్తారేం!"

"నీ కెంతో చక్కగా అనిపించుతుందేనా కవిత్వం?"

"పిచ్చిభాగవతపుపాటలు వ్రాయరాదూ? పేరు కలుగుతుంది, డబ్బు కలుగుతుంది"

"ఎంతో నైపుణ్యం గలవారున్నారా పాటలు కూర్చటానికి. నేను వ్రాస్తే ప్రజను ఆకర్షింపను. నా కవనమంతా నీకు వినిపించటానికే"

"కాదు. మీరు వ్రాయక తప్పదు"

కవి భాగవతపుపాటలు వ్రాయ నారంభించాడు. ఆపాటలు విని శ్యామ సంతోషానికి మేఱలేదు. కానీ ప్రజలు వాటి నుపహారంగ సైతం గ్రహింప వెనుదీసారు. పాటలలో రాగం తాళం మేళవించలేదు.

"మాసావు, శ్యామా?"

"బాహ్యాడంబరాన్ని పూజించే ప్రజలకు అంతర్గతసౌందర్యాన్ని గ్రహించే శక్తి లేదు"

కవి మందహాసం చేసాడు.

"మీరోమాటు చెప్పారు, కష్టసుఖాలు కావడికుండ లని. మన కష్టాలిలా వేలు పట్టి నిలుచుంటాయి, పోవేమ్మా?"

"నుగుటి వ్రాతె నూతోల్లు చింతించినను తప్పదు.?

"ఒక్కరే కష్టమంతా అనుభవించాలని భగవంతు డాశీర్వదిచాడేం?"

"కర్మఫలం"

"అంటే?"

"మన మనభవించుతూంది."

"సరే, భగవంతు నాశ్రయించితే కష్టాలింకా ఎక్కువవుతాయట నిజమే?"

"నిజం,"

"ఏం?"

"సుఖం కలిగితే భర్తృడు సర్వం మఱచిపోతాడు, భగవంతునిసైతం."

"మన గడ్డికొంప రాజప్రాసాదమై మనం రాజభోగం అనుభవించినను అతన్ని మఱువను."

"ఈ ప్రతిజ్ఞ ఐశ్వర్యంలో నిలువ దని అతి డెఱుగును."

"చూడండి, నిర్మలమైన ఆకాశం, దాని కావల దేవుడు లేడూ? మనదుఃఖం చూడటంలేదూ?"

"ఉన్నాడు. ఆకాశంలోని మనోహరత్వం మన దుఃఖాన్ని కప్పివేసుంది."

"ఇవ్వాళ మనోరమ యింటికి వెళ్లాను. ఆమె బంగారం గొలుసుమీద నక్షి చమత్కారంగా నుంది".

"అనుకున్నావు నీ కటువంటి గొలుసు లేదని."

"కాదు. ఆమె నా మెడలో వేసిం దా గొలుసు. అనుకున్నాను మీ రప్పుడు నన్ను చూడలేకపోయారని."

"మాసేభాగ్యం లేదు."

"ఎప్పుడూ చీకటిగా నుండదు. చీకటి తరువాత వెలుతురు వస్తుంది. ఆవెలుతురులో చూసేభాగ్యం కలుగకుంది."

"ఎవరి కెఱుక?"

త్వరలో పేదతనపు లేయి గడుస్తుం దని ఐశ్వర్యప్రభాతం వస్తుం దని శ్యామహృదయంలో ఆశ ఉదయించిం జంచేతనో. ఆమె కళ్ల దుదుట పేదకొంపలు భాగ్యప్రాసాదాలుగా, ఐశ్వర్య జ్యోత్స్న సంపూర్ణ రాహుగ్రహితచంద్రికగా మాఱటం చూసింది. తన ఆశ పేరాసమైనను నిశ్చేతుకం కాదు.

3

"సదా గంభీరంగా ఏం ఆలోచించుతూంట, శ్యామా?" అని ప్రశ్నించాడు కవి కవికంఠంలోని ఆదరాన్ని ఎదుర్కొనేది శ్యామమృదుస్వరంలోని సంకల్పనయొక్క దార్ఢ్యం.

"దుఃఖం చిరంజీవి కాదుగా?"

"సుఖం కలిగితే."

"చింత స్థిరమైతే రామాయణం భారతం అబద్ధం. నీరం కాదు, రాత్రితరువాత పగలు వస్తుంది."

రోజులు గడుస్తూన్నవి. కానీ శ్యామ నిరీక్షించుతూన్న ప్రభాతం రాలేదు. ఆమెలో అధైర్యం నిరుత్సాహం నిండుకున్నవి.

"రామాయణం నిజం? సీత, సావిత్రి, దమయంతి—"

"అంతా నిజం శ్యామా! మనం చిరకాల మనుభవించి దుఃఖంతో ఐక్యమయాం. దుఃఖంకి మనకు భేదం లేదు. దుఃఖాన్ని దూరం చేసినా మనకు సుఖం లేదు. మనం మూర్తీభవించినదుఃఖం. కలిసిన ఇత్తడి బంగారం పడబఱుపవచ్చును, కానీ ఇత్తడిలోనుంచి ఇత్తడిని ప్రత్యేకించి ప్రయోజనం లేదు."

"ఈసైజం నిజం కానీ మీవేదాంతం నచ్చలేదు. మగవా డింట కూచుంటే లక్ష్మికి చోటు లేదు."

"ఏం చేయాలి?"

"నిష్ప్రయోజకులు రెండుపూటలు తిండి సంపాదించుకుంటారు. మీచేత కాదేం?"

కవి నవ్వాడు. జనా బివ్వక గానమారంభించాడు.

"తనపాట్ల పోషించుకోటానికి శక్తిలేని మగవాని బ్రతుకు—"

కోపం ఎక్కువ కావటంవలన వాక్యం పూర్తికాలేదు. క్రమంగా కలకంఠి శ్యామను పేడతేకం కలహకంఠిగా జేసింది.

"నే నింకొకరిని పెళ్లాడియుంటే?"

"సుఖం చియుండుదు శ్యామా!"

"నిశ్చయంగా"

"సుఖం బజారులోని వంకాయలైతే దుఃఖాని కీప్రపంచంలో చోటు లేకపోతుంది."

విరక్తితో శ్యామ వీధిలోనికి వెళ్లింది. మనోరమ యింట దాస్యవృత్తి అవలంబించిందామె. భర్తలో నుంచి తగని మనోలాలస తను ప్రయత్నించి తప్పించలేకపోయింది. అతను శ్రమపడడు; ఆకలి నోర్చగలడు! తానో? పరిశ్రమ చేయకపోతే సహింపకపోని ఆకలి నెలా తీర్చుకుంటుంది?

4

మనోరమ కాశీ వెళ్ల నిశ్చయించింది. వెంట నొక పరిచారిక కావాలి. తనఉద్దేశం శ్యామకు తెలిపింది భర్తను విడిచి వెళ్లటానికి ఆమె మనస్సు వెనుదీసింది. కానీ అనాయాసంగా కలుగబోయే పుణ్యక్షేత్ర దర్శనం ప్రలోభనం ఉత్సాహం కలిగించిందామెలో.

"నిద్రపోతున్నారా?"

"లేదు"

"మనోరమ కాశీ వెడుతుంది. నన్ను వెంటరమ్మని చెబుతూంది."

"వెడతావా?"

"మీరు చెబితే."

"నేను చెప్పితే నీవు వెళ్లగలవా? శ్యామా!—"

"అలా అనవద్దు."

"నిరుపాయం వలన వీవు వాళ్లింట పని చేస్తూన్నావు. వేయి కష్టాలు కలిగినను నీ ముఖంలో వెలిగే వెన్నెల నాసుండెలో అలముకున్న చీకటినితొలగించుతూంది. నిన్ను విడిచిఉండలేను. అంతే కాదు—"

"మఱి?"

"నాపు పుట్టుపు లెప్పుడు సంభవించుతవో చెప్పలేము."

శ్యామ భర్తసుండెమీద పడి ఏడ్చింది.

మనోరమతో శ్యామ తీర్థయాత్రకు వెళ్లింది. కవిసుండెలో విరహం విజృంభించి కవిత్వాన్ని జనాకర్షణీయంగా జేసింది. మనోరమ యింటికి తిరుగుచూ వెళ్లాడు కవి. ఆమె వ్రాసిన ఉత్తరాలలో శ్యామ కబురు లేకున్నను "అంతా క్షేమం" అనే వార్త అతని కానందం గొలిపేది. ఉత్సాహంతో నడిబడ్డున కూచుని విరహగీతికలు వ్రాశాడు.

మనోరమ తిరిగివచ్చింది. కానీ వెంట శ్యామ లేదు. కఠోరమైనవార్త కవిచెవులను బధిరం చేసింది. శ్యామ ఈ ప్రపంచాన లేదు! అతడు నమ్మలేదు! అతని హృదయాన్ని పరీక్షించటానికి శ్యామ ఎవరెరుగనిచోట దాగియుంది!

ఇన్నాళ్లు శ్యామ యింట లేదు. కానీ, నే డతని కిల్లు శూన్యంగా కనిపించింది. విరహగీతికలు స్నేహితుల కిచ్చి ఇల్లు విడిచి వెళ్లాడు.

5

ఒకనాడు కవి కాశీ చేరాడు. శ్యామ కనిపించుతుం దని ఆశ! కాశీ అతన్ని ఆకర్షించింది. చాలరోజులు గడిచాయి.

పలచగా చీకటి క్రమ్మింది. ఇఱుకు సందు. ఇళ్లలోనుంచి దీపాల వెలుతురు దారి నొకింత చూపించుతూంది. కవి వస్తూన్నాడామార్గాన. అకస్మాత్తుగా ఎదుట, చెంత కనిపించింది శ్యామ! ప్రేతస్వరూపం కాదుగా! శ్యామ కాదు. ఆమె ముఖాన చిరదుఃఖచిహ్నం లేదు. ఉత్సాహం, ఉద్రేకం, సంతోషం తాండవించుతూన్నవి. బంగారువగలు, బనారస్ చీర సహజసౌందర్యాన్ని ద్విగుణీకరించుతూన్నవి. ఆనందభరించలేక కవి ఆమెను కౌగలించబోయాడు. ఆమె తప్పించుకొని వెంట రమ్మని సంకేతరూపంగా చెప్పింది.

ఇద్దరూ వెళ్లారు చంద్రమతీతీర్థంవంక, నిర్జన శ్మశానం. భర్త కాళ్లకు మ్రొక్కింది శ్యామ, కానీ పాదాలను ముట్టుకోలేదు. ఆవేగంభరించలేక కవి ఆమెను దగ్గరగా చేర్చుకోయాడు. తప్పించుకొని ప్రశ్నించిందామె

"క్షేమంగా నున్నారా?"

"శ్యామా!"

"మీ శ్యామ చనిపోయింది. ఆమెను పిలిచి ప్రయోజనం లేదు. రామాయణం, భారతం అబద్ధం కాదని జ్ఞాపకముంది ..... గుండెలో దావాగ్ని నెలకొంది."

"నీకోసం ఇంతదూరం వచ్చాను. చేరుతూన్నకొలది దూర మవుతూన్నావు. నీవు చచ్చిపోయావని అందరు చెప్పారు. నేను నమ్మలేదు."

"ఏం?"

"నాశ్యామ నన్ను విడిచి ఎక్కడికీ వెళ్లదు నే నెఱుగక, పరలోకమైనా."

"మీకు తెలుసునా?"

"తెలుసునని కాదు. వెళ్లదని ఆమెను మళ్లా చూడగలిగాను."

"ఈఆశ నాప్రాణాలు నిలిపింది. ఆనాడే శరీరం కళేబరమైనతనాడే చనిపోదును."

కవి త్రుళ్లిపడటం చూసి శ్యామ మందహాసంచేస్తూ చెప్పింది,

"దుఃఖంతరువాత సుఖం వస్తుందని మీ రెందుకు నేర్పారు? సుఖంకోసం నిరీక్షించి నాసుండె నిరుత్సాహంతో నిండింది సుఖం రాలేదు. కారణం? సుఖం తనంతట రాదు. రప్పించాలి—నేడు ఈచీర, ఈనగలు, ఈ కళ—గుణం, కష్టం నడికినా కనిపించదు నాలో."

చాలసేపు కవి ఆమెముఖంవంక తదేక దృష్టితో చూసి చెప్పాడు.

"నీసుండెలోని రహస్యం కనుక్కున్నాను. సుఖంకోసం నడికినడికి ఆవేగంతో, మందహాసం చేస్తూన్న దుఃఖాన్నిలో సుఖజ్యోత్స్నయని పొఱబడి ఉఱికింది నీ సౌందర్యం. ఆదుఃఖముందహాసమే ఇపుడు నీలో వెలుగుతూన్నకళ!"

శ్యామభర్తపాదాలమీద వ్రాలి వెక్కి వెక్కి ఏడ్చింది.

"కుమిందుతావా?"

జనాబివ్వక కవి ఆమెను బాహువులలో బంధించాడు. ఆరెండుసుండె లొక టయి ఒకరి రహస్యం ఇంకొకరికి చెప్పకొని ఆనందంతో ఎన్నోగోలలు గడుపసేరు. పశ్చాత్తాపం ఎడబాటు కల్పించింది. ఈసారి శ్యామ నిజంగా ఈప్రపంచాన్ని విడిచింది.

బొంబాయి టెక్స్టైయిలు

కమిషనరుగారు 1943 వ సం॥ ఆగస్టు 27-వ తేదిన జారీ చేసిన ప్రకటన

ఆగస్టు 19 వ తేది గల ప్రకటనలో చిరరనున్న పేర్కొనబడిన ప్రకారము ఆగస్టు 31 వ తేదికి తరువాతి పూరా జిల్లాలో పట్టణాలలో తమవద్ద నున్న నుర్తు వేయబడని నిల్వలను కంట్రోలు బోర్డువారి ద్వారా ఇండియా గవర్నమెంటు వారికి వారు యివ్వజూపునపుడు వర్తకులు, ఈ క్రింది క్రమమును అనుసరించవలెనని ఇందు మూలముగా ప్రకటించవలెనైనది:—

1. నూలుబట్టల యొక్కయు, నూలు యొక్కయు (పై అధికారపు) ఉత్తరువు యొక్క కార్యమాల నిమిత్తము బట్టల కొరకును నూలు కొరకును దరఖాస్తులు, క్రమముగా సెంబరు $\frac{CBX}{CL}$ లేదా $\frac{CBX}{Y}$ నమూనాలలో రెండు ప్రతులుగా వ్రాయబడి రాష్ట్రము సంస్థానము వలన పేర్కొనబడిన అత్యంత సమీపమున నున్న స్థానికాధికారికి పెట్టుకొనబడవలెను. టెక్స్టైయిలు కమిషనరుకు దరఖాస్తు పెట్టుకొనుట మూలముగా నమూనా ప్రతులను పొందవచ్చును. (ఇటుతరువాత రాష్ట్రములయందున్న ట్టియు సంస్థానములయందున్నట్టియు స్థానికాధికారులకు నమూనాలు పంపబడును.)

2 దరఖాస్తుతో ఈ క్రిందివాటిని కూడ జతపరచి పంపవలెను:—

(a) బట్టలు నూలు ఏ ఖరీదుచొప్పున కొనబడినదో ఆ ఖరీదును చూపునట్టి పైకమును చెల్లించుటకైన ఇన్‌వాయిసులయొక్కయు రసీదుల యొక్కయు నకళ్లు (కొరబడిన యెడల అసలు ఇన్‌వాయిసులను రసీదులను హాజరుపరుచబడవలెను.) వీటితో కూడ వడ్డీ మరియు కలిగిన ఖర్చులయొక్క వివరమును కూడ పంపవలెను.

(b) 1943 వ సం॥ జూలై, ఆగస్టు నెలలలో దరఖాస్తుదారుడు చేసిన ఈ వస్తువుల విక్రయముల యొక్కయు, అట్టి ప్రతి విక్రయపు ధరయొక్కయు వివరము, దరఖాస్తుదారుడు తన విక్రయముల వివరమును బుజువుచేయుటకు తన పుస్తకములను హాజరుపరుచవలెనని కోరబడిన యెడల అట్లు ఆయన వాటిని హాజరు పరచవలెను. ఈ వస్తువులు ఎట్టి ధరలకు విక్రయమునకు చూపబడెనో తెలుపునట్టి కొనుగోలు దారులకు పంపబడిన వుత్తరములు, సర్క్యులరులు, మేనైన నున్నయెడల వాటి నకళ్లుకూడ పంపబడవలెను. తన నిల్వలను విక్రయించుటకు వర్తకుడు చేసిన ప్రయత్నములకు సంబంధించిన ఇతర సాక్ష్యము మేనైన యున్న యెడల అది కూడ పంపబడవలెను.

(c) 1943 వ సం॥ ఆగస్టు 19-వ తేదిగల ప్రకటనలో ప్రసిద్ధపరచబడిన ధరలతో పోల్చిచూచినపుడు, యివ్వజూపబడిన వస్తువులకు దరఖాస్తుదారుడు చేసిన గరిష్ఠమైన ధర అంచనా కూడ దరఖాస్తులో తెలుపబడవలెను.

(d) బట్టయొక్క పూరా వెడల్పుతో ఒక మచ్చును నిల్వలలో ఒకటికి మించిన రంగులు కల బట్టలన్న యెడల ఆ రంగులలో తునకలను కూడ పంపవలెను.

3. స్థానికాధికారి పిలైన యెడల టెక్స్టైయిలు కంట్రోలుబోర్డు తాలూకు స్థానిక సభ్యునితో ఆలోచించిన మీదట దరఖాస్తును టెక్స్టైయిలు కమిషనరుకు పంపవలెను నిల్వయిప చూపబడిన నిల్వలను విక్రయించుటకు దరఖాస్తుదారుడు నిజమైన ప్రయత్నములు చేసెనని తాను తృప్తిపడిన యెడల ఆయన సదరు దరఖాస్తులో అట్లు వ్రాసి మరి పంపవలెను. ఈ విషయములో స్థానికాధికారి తృప్తిపడని యెడల యివ్వజూపబడిన వస్తువులను కొనుటకు గవర్నమెంటు వారికి యిష్టము లేదని యెండార్సుమెంటు వ్రాసి వర్తకునకు దరఖాస్తు త్రిప్పివేయబడును. మరిన్ని పట్టణాలు పట్టణాలు వంటనే తెలుపబడని యెడల వుత్తరువు ప్రకారము ఫిర్యాదు చర్య తీసుకొని రాబడుటకు దరఖాస్తుదారుడు అర్హుడై యుండును.

4 స్థానికాధికారివలన బలపరుపబడిన దరఖాస్తులు అందిన మీదట టెక్స్టైయిలు కమిషనరు టెక్స్టైయిలు కంట్రోలు బోర్డు తాలూకు చేర్మనుతో సంప్రదించి అమ్మజూపబడిన వస్తువులకు గరిష్ఠమైన ధరను, (నూటికి 5 నుండి 7 వరకు మారునట్టి త్రోసివేతను నిర్ణయించి అమ్మజూపబడిన వస్తువులను గవర్నమెంటువారి పక్షమున కొనుటకు చివరికి నిర్ణయింపబడిన యెడల అంగీకరింపబడిన ధర చొప్పునను త్రోసివేతతోను కొనదలచుకొన్నామని దరఖాస్తుదారునకు రూఢిగా చెప్పుటకు బోర్డుయొక్క చేర్మను కోరబడును.

5 అమ్మజూపబడిన వస్తువులు ఆమోదింపబడిన యెడల సదరు వస్తువులను పరిష్కరించుటను గూర్చియు వాటి నిమిత్తము పైకమును చెల్లుబడి చేయుటను గురించియు పలహాలు బోర్డుయొక్క చేర్మనుగారు వర్తకునకు ఇచ్చెదరు. సదరు వస్తువులు అంగీకరింపబడని యెడల ఆ విషయమును తెలుపు యెండార్సుమెంటుతో దరఖాస్తు అది అసలు యే స్థానికాధికారి ద్వారా పంపబడినదో ఆ స్థానికాధికారి ద్వారా త్రిప్పివేయబడును.

6. పైన జెప్పబడిన విధముగా ఒక వర్తకుడు గవర్నమెంటువారికి వస్తువులను యివ్వజూపిన సందర్భములో అట్టి వస్తువులు, పై అధికారపు వుత్తరువు యొక్క 14 (1) వ క్లాజు తాలూకు నిబంధనలనుండి తాత్కాలికముగా యిట్లు మినహాయింపబడవలసినవలన అతని దరఖాస్తుమీద గవర్నమెంటువారు ఒకనిర్ణయమునకు వచ్చువరకు, సదరు వస్తువులను పూరా బేళ్లలో ఆయన వుంచుకొనవచ్చును. ఆయన దరఖాస్తుపంపినట్లు దాఖలా నిమిత్తము దాని మూడవప్రతిని తానుంచుకొనవలెను. సదరు నకలుమీద, దరఖాస్తును స్థానికాధికారికి పంపిన రిజిస్టరు సదరు యొక్క నెంబరును తేదీని సిరాతో వ్రాయవలెను. దరఖాస్తు తాలూకు యీ నకలు, పై అధికారపు సిబ్బందియొక్క యే స్థానిక వుద్యోగియైన కోరినపుడు హాజరు పెట్టబడవలెను.

7. ఒకవర్తకుని దరఖాస్తును గూర్చి ఆలోచించు చున్నప్పుడు గవర్నమెంటువారికి యివ్వజూపబడిన వస్తువుల ఎ తానుయితరత్రా అమ్మకలిగిన యెడల అతను అట్లు చేయుటలో ఆక్షేపణ యెంతమాత్రము ఉండెడు.

మదరాసు గవర్నమెంటువారు జారీచేసిన 1943 వ సం॥ సెప్టెంబరు 4 వ తేది గల ప్రకటన

1943 వ సం॥ ఆగస్టు 27 వ తేది గల టెక్స్టైయిలు కమిషనరుగారి ప్రకటనలో ప్రకటింపబడిన క్రమము చొప్పున 1943 వ సం॥ ఆగస్టు 31 వ తేది తరువాత గుర్తు వేయబడనట్టియు విక్రయింపబడనట్టియు తమ వద్దనున్న పూరా బేళ్లలో లేదా పెట్టెలలోనుండు బట్టల లేదా నూలు నిల్వలను ఇండియా గవర్నమెంటువారు కొనగోలు చేయు నిమిత్తము యివ్వజూపుట కుద్దేశించుచు మన్యూహ, నిల్వలు యేజిల్లాలో నున్నవో ఆజిల్లాయొక్క టెక్స్టైయిల్ కంట్రోలు ఆఫీసరుకు తమ దరఖాస్తులను పెట్టుకొనవలెను. నీలగిరిజిల్లాకు తప్ప తక్కిన ప్రతి జిల్లాకును ఒక ప్రత్యేక టెక్స్టైయిలు కంట్రోలు ఆఫీసరు కలదు. నీలగిరి జిల్లా, కోయంబత్తూరు టెక్స్టైయిలు కంట్రోలు ఆఫీసరు వినారణాధికారములో చేర్పబడినది

ఉచితము! ఉచితము!

ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విడ్జర్లాండులో తయారైనవి.

10 సంవత్సరములు గ్యారంటీ.

రు. 1000 లు పందెము అద్భుత పరిశోధన

మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సునాయాసంగా సాధించగలరు. అది యెటువంటి గండం నుండైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధుల్ని సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. వేయేల యిది కేవలం అంగరక్ష.

నెల రు. 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.

రు. 5-0-0 లకు. 8 రు. 18-0-0 లకు. 12

ఈ ఉంగరాన్ని అందరు కొనేటందుకుగాను మా యేజంట్లకు ఒక నిజమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా నుండును. 10 సం॥లు గ్యారంటీ యివ్వబడును.

ఒకటి లేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఖర్చులు రు. 0-13-0. అధికము. మూడు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఉచితము.

మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంతి బాధ్యతపైన బాగుచేయించెదము. E (2-85)

EASTERN ARTS ACADEMY,

A. NO. 233, LAHORE.